సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను


హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విజయవంతంగా నడుస్తున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత) సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044
9966555449

హంస కలం వార్త

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :77 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, ఆదివారం 05 - 04 - 2026

## న్యూక్లియర్ వెపన్ వాడితే మ్యాప్‌లో మీ దేశమే ఉండదు



- డ్రాగన్ కంట్రీ చైనా చేసిన కామెంట్స్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసాయి.
- పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి చైనా గట్టి హెచ్చరిక జారీ చేసింది.

డ్రాగన్ కంట్రీ చైనా చేసిన కామెంట్స్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసాయి. పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి మిగతా 2లో

## 'రోజూ మాట్లాడొద్దు.. రోజుకో మాటొద్దు, ఇదేమీ షో కాదు'



- "ఇది వాళ్ల నిర్ణయం, ఇప్పుడనుకుని ఉపయోగం లేదు"
- ఇరాన్ యుద్ధం విషయంలో సీరియస్ అప్రోచ్ అవసరమని, అది రోజుకొకలా మారకూడదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ అన్నారు.

ఇరాన్ యుద్ధం విషయంలో సీరియస్ అప్రోచ్ అవసరమని, అది రోజుకొకలా మారకూడదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ అన్నారు. సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని ఉద్దేశించి మేక్రాన్ ఈ సూచన చేశారు. మిగతా 2లో

## పునర్నిర్మాణానికి నడుం బిగించండి



- ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశం
- అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

టెహ్రాన్ : అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మిగతా 2లో

## పెద్దల సభలో తెలంగాణ పంచాయితీ



- రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు--2026పై జరిగిన చర్చలో తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ చర్చ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది
- వివిధ అంశాలపై పార్టీలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి.
- 'భద్రాచలం గ్రామాలను ఏపీలో కలపడం కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టంలోనే ఉంది.

రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు--2026పై జరిగిన చర్చలో తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. మిగతా 2లో

### 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్

# రాజధానిగా మారుస్తాం

- దుష్ట శక్తుల కుట్రలను ఛేదించాం
- 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు.
- టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు.
- పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.
- "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే.కలిసికట్టుగా ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.
- తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు.

**దక్షిణాసియా వస్త్ర రాజధానిగా తెలంగాణ**

**టెక్స్‌టైల్ మన DNAలోనే ఉంది**


**సినిమా, ఫ్యాషన్, గ్రీన్ టెక్నాలజీ**

**త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం..**




2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు.టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మిగతా 2లో

## సాగు చేసుకోండి ఎవరు ఆపుతారో చూద్దాం



- భూములు వదిలే ప్రసక్తి లేదు
- ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- భూములు మీరు సాగు చేసుకోండి ఎవరు ఆపుతారో చూద్దామని మాజీమంత్రి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారు.

భూములు మీరు సాగు చేసుకోండి ఎవరు ఆపుతారో చూద్దామని మాజీమంత్రి రైతులకు ధైర్యాన్ని ఇచ్చారు. పారిశ్రామిక వాడ పేరుతో కాలాపూర్, రాపోల్ గ్రామాల్లో భూసేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.కాలాపూర్, రాపోలు రైతులు చేపట్టిన నిరవధిక దీక్ష శుక్రవారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు శుక్రవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మద్దతు పలికి రైతులకు మీకు అండగా మిగతా 2లో

## ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడీ..

# తల్లిదండ్రుల బాధలు పట్టవా?

**ఫీజులు పెంచి జీతాలు పెంచడం లేదు**

- ముఖ్యమంత్రే ఓపెనింగ్స్ కు వెళ్తున్నారు:
- నార్త్ స్కూల్స్ లో మన వాళ్లకు ఉద్యోగాలేవి?
- బీఆర్ఎస్ లో నన్ను అక్కడికే పరిమితం చేశారు
- ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు దోపిడీపై ప్రభుత్వం నియంత్రణ చట్టం తీసుకురావాలని ఇందుకోసం ● అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బిల్లు పాస్ చేయాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.



ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు దోపిడీపై ప్రభుత్వం నియంత్రణ చట్టం తీసుకురావాలని ఇందుకోసం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బిల్లు పాస్ చేయాలని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో

## మూలవాసులకు ఎస్టీ కేటగిరీ



పరిపాలన, ఆరోగ్యరంగంపై ప్రత్యేక దృష్టి

అస్సాంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ

మూలవాసులుగా గుర్తించిన ఆరు తెగలకు ఎస్టీ హోదా, పాలన, ఆరోగ్యం, పారిశ్రామికీకరణ తదితర 11 రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత..కీలకాంశాలుగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు.

గువాహటి: మూలవాసులుగా గుర్తించిన ఆరు తెగలకు ఎస్టీ హోదా, మిగతా 2లో

## దేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి

# కాంగ్రెస్, వామపక్షాల కుట్రలు

**నిజమైన ఆటగాడు.. సంజు శాంసన్‌ను చూసి నేర్చుకోండి**

- టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు.
- ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో శాంసన్ కనబరిచిన అద్భుతమైన ఆటతీరును ఆయన కొనియాడారు.



టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల ముగిసిన మిగతా 2లో

## రేవంత్ పోవాలి.. మార్పు రావాలి



- 'రెండేళ్ల పాలనలోనే సీఎం రేవంత్ రెడ్డి పోవాలి.. మార్పు రావాలి' అనే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు
- గతంలో కూడా కేసీఆర్ పోయి మార్పు రావాలనే నినాదంతోనే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారని స్పష్టం చేశారు.

'రెండేళ్ల పాలనలోనే సీఎం రేవంత్ రెడ్డి పోవాలి.. మార్పు రావాలి' అనే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి మిగతా 2లో

- నారాయణపేట జిల్లా: గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు.
- గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు.
- నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.
- ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.
- ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు.

### 'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం

# సంతోషంగా ఉంది.

**గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా**


**బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం**

**మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు.**



నారాయణపేట జిల్లా: గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. మిగతా 2లో

## ఏ పేదోడూ ఆఫీసుల చుట్టూ తిరగొద్దు



- భూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం
- ఇందులో భాగంగానే భూభారతి పోర్టల్ తెచ్చాం: పొంగులేటి

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే సమీకృత భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ కింద మిగతా 2లో

# ప్రతి ఒకరు టోల్ ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ పథకాలపై గాని, సంక్షేమ పథకాలపై గాని, అభివృద్ధి పథకాలపై గాని, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంపై గాని, పార్టీ నాయకుల పై గాని, ప్రతి పథకం అందుతున్న లేదా అని తెలుసుకోవడానికి, మరింత ప్రజలకు సేవ చేసేందుకు, ఏమైనా ప్రమాదాలు గానీ, లోపాలు గాని, ఎలాంటి సమస్యలు ప్రజలకు తలెత్తిన వాటిని వెంటనే పరిష్కరించేందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరింత సేవా అందించాలన్న సదుద్దేశంతో టోల్ ఫ్రీ నెంబర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినం చేసుకోవడం వల్ల అటు ప్రభుత్వానికి, ప్రజలకు ఎంతగానో ఈ టోల్ ఫ్రీ నెంబర్లు ఉపయోగపడతాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కి నేరుగా ఫిర్యాదు చేసేందుకు పోర్టల్ ఫిర్యాదు నంబర్ 181, విద్యుత్ సేవ అధికారులకు 1912 టోల్ ఫ్రీ నెంబర్, జంతు సేవ పరిరక్షణకై, కొన్ని జంతువుల వల్ల కలిగే నష్టాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1962, పోలీసుల సేవ పొందేందుకు 112- లేదా100 టోల్ ఫ్రీ నంబర్ కు, అగ్ని మాపక సేవ టోల్ ఫ్రీ నెంబర్ 101, అంబులెన్స్ సేవ టోల్ ఫ్రీ నెంబర్ -102, ట్రాఫిక్ పోలీస్ సేవ టోల్ ఫ్రీ నెంబర్ 103, విపత్తు వచ్చిన సమయంలో నియంత్రణకై 108, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, రైల్వే విచారణ టోల్ ఫ్రీ నెంబర్ 139, అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1031, రైలు ప్రమాదం సమయంలో ఆదుకునేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1072, రోడ్డు ప్రమాదం సమయంలో ఆదుకునేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1073, ముఖ్యమంత్రి హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1076, క్రైమ్ వ్యంగ్యం టోల్ ఫ్రీ నెంబర్ 1090, మహిళల హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1091, భూకంప సమయంలో ప్రభుత్వం ఆదుకునేందుకై టోల్ ఫ్రీ నెంబర్ 1092, పిల్లల దుర్వినియోగ సహాయం పై టోల్ ఫ్రీ నెంబర్ 1098, రైతు కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1551, పౌర కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 155300, బ్లడ్ బ్యాంక్ టోల్ ఫ్రీ నెంబర్ 9480044444, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ల వల్ల ప్రజలకు అధికారులు సరైన న్యాయం చేయకపోయినా, ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని వారు, అన్యాయం జరిగిన వారు, ఇతరత్రా ప్రతి ఒక్కరూ తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు ఎంతో ఉపయోగపడతాయి అని పలువురు మేధావులు, ప్రొఫెసర్లు

# టెండర్ల రద్దుకు పోరాటాలకు సిద్ధం కండి

## చేనేత కార్మికులకు వనం శాంతి కుమార్ పిలుపు..



**హైదరాబాద్, హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26::** రాష్ట్ర విద్యా శాఖ 2026-27 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేయాలని 105.54 కోట్ల రూపాయల ఆర్డర్ ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో కు ఇచ్చింది. ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోని టెస్కోకు షాక్ ఇచ్చి ప్రయివేట్ వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయుటకు విద్యా శాఖ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల ఉపాధిని ఊడగొట్టడమే! 393 చేనేత పారిశ్రామిక సహకార సంఘాలలో పని చేస్తున్న వేలాది చేనేత కార్మికుల పొట్ట కొట్టి నడి బజార్లో పడేయడమే. అని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల కోసమే పని చేయాలని, వారి ఉపాధి కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని గుర్తు చేశారు. ప్రభుత్వం తమ భాధ్యత మర్చిపోతే ఉద్యమాలు పోరాటం ద్వారా గుర్తు చేయాల్సిన బాధ్యత చేనేత కార్మికులు, చేనేత పరిశ్రమ శ్రేయోభిలాషుల మీద ఉన్నదని అన్నారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం పిలుపుతో 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు వేలాది మంది చేసిన ధర్నాతో వేలాది మంది చేనేత కార్మికులకు ఋణమాఫీ జరిగిందని అన్నారు. 2026 మార్చి 25 న ఇందిరా పార్కు హైదరాబాద్ వద్ద జరిగిన ధర్నాతో రాష్ట్రంలో నిన్న జరిగిన గ్రామ సభలలో వేలాది మంది చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం అమలు అయ్యింది. జియో టాగ్ ఉన్న చేనేత కార్మికులకు 2000/- రూపాయలు అనుబంధ కార్మికులకు 500/- చొప్పున వారి వారి అకౌంట్ లలో జమ చేశారన్నారు. 13 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగకుండా ఉన్న చేనేత పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చేనేత కార్మికుల పోరాటం వల్లనే కొలిక్కి వచ్చి సహకార సంఘాల ఓటరు లిస్టులు తయారు చేయుటకు ఆదేశాలు వచ్చినవి. చేనేత కార్మికుల అలుపెరగని పోరాటాల వలననే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. పోరాటాలలో పాల్గొని విజయవంతం చేసిన చేనేత కార్మికులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ టెస్కో నుండి కొనుగోలు చేయకుండా అడ్డదారిన ప్రవేశ పెట్టిన టెండర్ల విధానానికి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని చేనేత సోదర సోదరీమణులకు విజ్ఞప్తి చేశారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం చేయాల్సిన డిపాజిట్ పది నెలల నుండి చేయడం లేదు. నేతన్న భీమా పథకంలో టెస్కో నుండి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియో రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నట్లుగా మన సమస్యల పరిష్కారానికి మనమే ఉద్యమించాలి. ఎవరో వస్తారని ఏదో చేస్తారని భ్రమలో ఉండకుండా తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఇచ్చే పిలుపు అందుకుని ఉద్యమానికి ఉద్యుక్తులవ్వాలని కోరుకుంటున్నాను. ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# ఫీజు బకాయి చెల్లింపులో హైకోర్టు తీర్పు సరికాదు

## ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్




యాదాద్రి భువనగిరి జిల్లా స్టాపర్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** ఈరోజు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ×మండల అధ్యక్ష కార్యదర్శి దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫీజు బకాయిలు చెల్లింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును పునరుద్ధరించాలి పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు భరోసా కల్పించాలని విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని ప్రభుత్వం చెల్లించిన తర్వాత విద్యార్థులకు. అందించాలనే తీర్పు సరైంది కాదని దానివల్ల విద్యార్థులు చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవాలనే తీర్పు రావడం చాలా బాధాకరం ఉందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులకు కళాశాలలు ఎటువంటి ధ్రువపత్రాలను అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు చెల్లింపుల తరువాతే విద్య ధ్రువపత్రాలను అందుతాయనే నిరాశలు ఉన్న విద్యార్థులకు ఈ హైకోర్టు తీర్పు మరింత. నిరాశను మిగిలించిందని వాపోయారు అణగారిన వర్గాలు. ఇప్పుడిప్పుడే ఉన్నత విద్య ను అభ్యసించేందుకు ముందుకు రావడం జరుగుతుందని ప్రధానంగా ఈ ఫీజులు పొందేవారు విద్యార్థులు రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు లబ్ధిపొందడం జరుగుతుందన్నారు. ఈ తీర్పు వల్ల విద్యార్థులు మరింత వేధింపులకు గరి కావాల్సిన పరిస్థితి తలెత్తుతుందన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యలో రాణించే విధంగా ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదల చేసి సమస్యలను పరిష్కరించే విధంగా హైకోర్టు ప్రభుత్వంనికి ఉత్తరాలు జారీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ× మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్, ఇరిగి వరుణ్,మండల నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో లబ్ధిదారులకు లక్షల సహాయం



సదాశివపేట, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సదాశివపేట మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ.7,26,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షుడు నరేష్ గౌడ్, సర్పంచులు కిష్టయ్య, అనిల్ రెడ్డి, కృష్ణారెడ్డి, నాగరాజు, మాజీ ఎంపిటిసిలు సత్యనారాయణ, అహమ్మద్, మానేయ్య, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, రాములు, సలావుద్దీన్, మాణిక్, చంద్రన్న, సంగమేశ్వర్, నల్లోల్ల కుమార్, కరుణాకర్, మాజీ ఉపసర్పంచులు రమేష్, మోతి సింగ్, పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి, మోబిన్ బాబా, రఫీ, రమేష్, మానేయ్య, మసూద్, శ్రీశైలం, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకాశాన్నంటిన శ్రీఆంజనేయం.. పేటలో భక్తి జ్వాల

## సదాశివపేటలో భారీ ఆలయం నిర్మాణం..

## 54 అడుగుల శ్రీఆంజనేయ విగ్రహం..

## భక్తి, ధర్మం లక్ష్యంగా ముందడుగు..

## పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు..

## భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రం..



సదాశివపేట, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** సదాశివపేట పట్టణంలో ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంచేలా శ్రీ అభయాంజనేయస్వామి,భక్తాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శుభారంభం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో ప్రధాన గడప పూజ ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ ఆలయం నిర్మాణం పట్టణ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. ప్రత్యేకంగా 54 అడుగుల ఎత్తైన ఆంజనేయ విగ్రహం ఈ దేవాలయానికి ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది. ఇంత భారీ విగ్రహ నిర్మాణం మెదక్ జిల్లాలో అరుదైనదిగా భావించబడుతోంది. ఈ విగ్రహం దర్శనానికి మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక అనుభూతికి కేంద్రబిందువుగా మారనుంది. పట్టణ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు పులిమామిడి రాజు తెలిపారు. భక్తి, ధర్మం, సేవ అనే విలువలను సమాజంలో బలపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే పుణ్యక్షేత్రంగా ఈ ఆలయం నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, కొద్ది నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయం పూర్తి అయిన తరువాత నిత్య పూజలు, ప్రత్యేక ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఆలయం నిర్మాణంతో సదాశివపేట పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఏర్పడనుందని స్థానికులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చే కేంద్రంగా ఇది మారనుందని భావిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో పులిమామిడి మమత, మాధవి, మనోజ్, పవన్ బజాజ్, దీపక్ బజాజ్, యువసేన నాయకులు రాగం అనిల్, చోటు, గుణాకర్, అఖిల్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా, ఈ ఆలయ నిర్మాణం సదాశివపేటలో ఆధ్యాత్మిక చైతన్యానికి నాంది పలుకుతూ, భవిష్యత్తులో పట్టణానికి కీర్తిని తీసుకురానున్న కీలక ప్రాజెక్టుగా నిలుస్తోంది..



# చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుని సన్మానించిన

## పబ్బు రాజు గౌడ్ డి సి సి ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా



యాదాద్రి భువనగిరి జిల్లా స్టాపర్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** చిన్న కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ ఉబ్బు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సురివి నర్సింహ గౌడ్ గ్రామ సర్పంచ్ చంద్రయ్య ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు చిన్న కొండూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బక్క మల్లయ్య.ఈ ఎన్నికకు సహకరించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు గ్రామ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎల్లప్పుడు పార్టీ బలోపేతానికి పార్టీకి అందుబాటులో ఉండి ప్రతి సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు.

# నిజాంపేట్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర





నిజాంపేట్, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మధురానగర్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాదయాత్ర చేపట్టి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, పారిశుద్ధ నిర్వహణ, దోమల నివారణ, వీధి దీపాల మరమ్మత్తులు, మంజీరా నీటి ఒత్తిడి, స్మశానవాటికల అభివృద్ధి, వృద్ధుల సంరక్షణ కేంద్రాలు, కూరగాయలు,మాంసం మార్కెట్లు, చెరువుల సుందరీకరణ వంటి మౌలిక వసతులపై ప్రజలు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. గత పన్నెండు ఏళ్లలో కోట్లాది రూపాయలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ నుంచి కార్పొరేషన్ దశకు, తరువాత మహానగర పాలక సంస్థలో విలీనంతో నిజాంపేట్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక వసతులు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ సాబేర్ అలీ, ఇంజనీరింగ్ అధికారి ప్రవీణ్ కుమార్, పారిశుద్ధ విభాగం శరన్ తేజ, వివిధ శాఖల అధికారులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేపిహెచ్బిలో కార్పొరేటర్ పార్కులు తనిఖీ






కేపిహెచ్బి, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** కేపిహెచ్బి డివిజన్‌లో పార్కుల అభివృద్ధి, పిల్లల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. శనివారం మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు 6వ ఫేస్‌లోని పీవీ నరసింహారావు పార్కును సందర్శించి పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, పనుల నాణ్యతను పరిశీలించారు. పార్కులో ఏర్పాటు చేసిన ఆట పరికరాలు సురక్షితంగా ఉండేలా, పిల్లలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పార్కులో శుభ్రత, తాగునీరు, లైటింగ్, నడక దారులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్క్ నిర్వహణను మెరుగుపరచాలని స్పష్టం చేశారు. సందర్భంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, ప్రతి ఒక్కరు రోజుకు కనీసం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. పార్కులు కేవలం వినోదం కోసమే కాకుండా ఆరోగ్య పరిరక్షణకు కీలకమని పేర్కొన్నారు. డివిజన్‌లో గత పదేళ్లుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అనేక పార్కులు, క్రీడా మైదానాలు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలకు అవసరమైన ఆట పరికరాలు ఏర్పాటు చేసి, వారిలో క్రీడలపై ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పిల్లల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో అవసరమని పేర్కొంటూ, తల్లిదండ్రులు కూడా పిల్లలను బయట ఆడేలా ప్రోత్సహించాలని సూచించారు. గాడ్జెట్‌లకు పరిమితమవుతున్న పిల్లలను క్రీడల వైపు మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్, కాలనీ సంఘ సభ్యులు, కాలనీవాసులు పాల్గొని పార్క్ అభివృద్ధిపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్థానికులు కూడా పార్క్‌లో మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు..

# కేపిహెచ్బిలో మెగా వైద్య శిబిరం






కేపిహెచ్బి, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 04 -26:** కేపిహెచ్బిలో భారీ వైద్య శిబిరం, 250 మందికి సేవలు కేపిహెచ్బి కాలనీ 6 పేజ్ అబ్దుల్ కలాం పార్కులో శనివారం ఘనంగా వైద్య శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి, దంత, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కాలనీకి చెందిన సుమారు 250 మంది ప్రజలు శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ ప్రజలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కరోనా అనంతరం ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భయపడకుండా బాధ్యతగా పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. గత రెండు సంవత్సరాలుగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సహకారంతో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీవాసులు మాట్లాడుతూ సాయిబాబు చౌదరి ఇరవై ఏళ్లుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కొనియాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు, దండమూడి శోభనాద్రి స్ఫూర్తితో ప్రజాసేవలో ముందున్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా నిలిచిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో కాలనీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# రిలీజ్ డేట్ మారడం వల్ల 'పెద్ది' కి నష్టమేంటీ?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాల్ని పెంచేసి అభిమానుల్లో సరికొత్త జోష్‌ని నింపాయి. ముందు మార్చి 26న రిలీజ్ కావాల్సిన ఈ మూవీని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కారణంగా వాయిదా వేశారు. ఫైనల్‌గా ఏప్రిల్ 30న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. అయితే ఈ రోజున కూడా రావడం లేదని, జూన్‌కు వాయిదా పడిందని, జూన్ 26న ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారని ప్రచారం మొదలైంది. రీసెంట్‌గా కిరణ్ అబ్బవరం నటించిన -చెన్నై లవ్ స్టోరీ- ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత ఎస్‌కెఎన్ పెద్ది రిలీజ్ డేట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జూన్ 26న మా సినిమాని రిలీజ్ చేయాలనుకున్నామని, అయితే అదే రోజున -పెద్ది- రిలీజ్ ఉందని సాయి రాజేష్ చెప్పారని, మా సినిమా రిలీజ్ డేట్‌ని త్వరలో ప్రకటిస్తామని చెప్పడంతో అసలు చర్చ మొదలైంది. ధురంధరుడి పై తెలుగు డైరెక్టర్ ఇంట్రెస్టింగ్ పోస్ట్! దీనిపై నెట్టింట చర్చ జరుగుతున్న వేళ ఎస్‌కెఎన్ స్పందించారు. తాను పొరబడ్డానని, -చెన్నై లవ్‌స్టోరీ-ని ఎప్పుడు రిలీజ్ చేద్దాం- అని సాయి రాజేష్ అడిగితే -పెద్ది-ని జూన్ 26న రిలీజ్ చేస్తున్నట్టుగా ట్వీట్‌లు కనిపిస్తున్నాయి. అందుకే ఆ మేకర్స్ ప్రకటించే వరకు నువ్వు మన సినిమా రిలీజ్ డేట్ ప్రకటించకు- అన్నారు. నేను ఫంక్షన్ హడావిడిలో ఉండి పెద్ది రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారేమో అనుకుని ఆ డేట్‌కి చెన్నై లవ్‌స్టోరీ రాదని చెప్పా- అంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేశారు. ఎప్పుడంటే? ఈ నేపథ్యంలోనే -పెద్ది- రిలీజ్ డేట్ మారితే నష్టమేంటీ? అనే చర్చ మొదలైంది. గతంలో బాహుబలి-బాహుబలి 2', 'ఆర్ ఆర్ ఆర్' వంటి భారీ పాన్ ఇండియా సినిమాల రిలీజ్ డేట్‌లు చాలా సార్లు వాయిదా పడి ఫైనల్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చాయి. అద్భుతమైన విజయాల్ని సొంతం చేసుకున్నాయి. -పెద్ది- కూడా అంతే అని అభిమానులు నెటిజన్‌లు అభిప్రాయపడుతున్నారు. అయితే సినిమా రిలీజ్ వాయిదా పడితే కొంతలో కొంత చిన్న సినిమాలు, టైర్ టు హీరోల చిత్రాలకు మాత్రం కొంత ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. సల్మాన్ సరసన దిల్ రాజు బిగ్ ప్లాన్ -పెద్ది-కి డైరెక్ట్‌గా కలిగే నష్టం ఏంటంటే పాటలతో వచ్చిన క్రేజ్ కొంత వరకు తగ్గుతుంది. ఇక ఇతర సినిమాల విషయానికి వస్తే పెద్ది వస్తుందా? అని ముందడుగేసే చిన్న సినిమాలు,టైర్ 2 హీరోల చిత్రాలు ప్రమోషన్స్ చేసుకుని తీరా రాదనుకున్న సినిమా వచ్చేస్తుందంటే మళ్లీ తమ సినిమాలని వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. అంతే కాకుండా అప్పటి వరకు చేసిన ప్రమోషనల్ ఖర్చు అంతా వృధా అవుతుంది. దీని వల్ల చిన్న చిత్రాల, టైమ్ 2 సినిమాల మేకర్స్ చాలా వరకు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇదంతా జరగొద్దంటే -పెద్ది- రిలీజ్ విషయంలో మేకర్స్ పూర్తి క్లారిటీతో నిర్ణయం తీసుకుని ఈ రోజునే పక్కాగా వస్తున్నామని ప్రకటిస్తే ఎవరికి ఎలాంటి నష్టం ఉండదు.





# ధురంధరుడి పై తెలుగు డైరెక్టర్ ఇంట్రెస్టింగ్ పోస్ట్!

రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ -ధురంధర్ 2- ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విడుదలైన 12 రోజుల్లోనే చాలా వరకు రికార్డుల్ని సమం చేస్తూ సంచలనాల దిశగా పయనిస్తోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్‌గా రూ.1400 కోట్ల మైలురాయిని చేరుకుని ఫస్ట్ పార్ట్ వసూళ్లని క్రాస్ చేసింది. ఈ స్థాయి వసూళ్లతో -ధురంధర్ 2- అత్యధిక వసూళ్లని రాబట్టిన ఇండియన్ సినిమాల్లో నాలుగవ స్థానాన్ని సొంతం చేసుకుంది. రానున్న రోజుల్లో దీని స్పీడు చూస్తుంటే ఫస్ట్ ప్లేస్‌కు చేరుకోవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఓ పక్క వసూళ్ల వర్షం కురిపిస్తున్న ఈ సినిమాపై ప్రాపగాండ మూవీ అంటూ ప్రచారం మొదలైంది. పలువురు కోలీవుడ్ డైరెక్టర్లు ఈ సినిమాపై తమ అక్కసుని వెళ్లగక్కుతూ నెట్టింట విమర్శలకు గురవుతున్నారు. సినిమా రిలీజ్ డే నుంచి టాలీవుడ్ స్టార్స్, స్టార్ డైరెక్టర్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కోలీవుడ్‌కు చెందిన స్టార్స్ కూడా ప్రశంసలు కురిపించినా వెట్రిమారన్, పా. రంజిత్ లాంటి దర్శకులు మాత్రం ఈ సినిమాపై విషం చిమ్ముతూ విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడంటే? రీసెంట్‌గా ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిసకతూనే ప్రాపగాండ అంటూ ప్రచారం చేస్తున్న వారికి చురకలు అంటించారు. అలాంటి వారిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ లైట్ తీసుకున్నారు. దర్శకుడు ఆదిత్యధర్‌తో పాటు హీరో రణ్ వీర్ సింగ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సినిమాని విమర్శించే వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దీంతో అనుపమ్ ఖేర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. దిల్ రాజు బిగ్ ప్లాన్ ఇదిలా ఉంటే తెలుగు స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా స్టోరీస్‌లో సినిమాపై స్పందిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. -ధురంధర్ 2- ప్రారంభంలో.., ముగింపులో ఆదిత్యధర్ ప్రతిభ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. యాక్షన్, పేలుళ్లకు అతీతంగా తల్లి కౌగిలి, ఆ కౌగిలి కోసం పడే ఆరాటం మనసును తాకుతాయి. రణ్‌వీర్ సింగ్ ఎప్పుడూ తన పాత్రలలో లీనమైపోతాడు. ఎప్పటికప్పుడు తన ప్రమాణాలను పెంచుతూనే ఉంటాడు. భారత దేశంలో అత్యధిక వసూళ్లని సాధించిన చిత్రంగా నిలిచినందుకు చిత్ర బృందానికి ప్రత్యేక అభినందనలు- అని షేర్ చేశారు. దీనికి సంబంధించిన ఇన్ స్టా పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కల్కి 2-ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం దీనికి సంబంధించిన షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ప్రభాస్‌కు సంబంధం లేకుండా జరిగే కీలక ఘట్టాలను అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్‌లపై చిత్రీకరిస్తున్నారు. ప్రభాస్ కూడా ఈ షూట్‌లోకి ఎంటరయ్యాడు. పార్ట్ 1కి మించి పార్ట్ 2 ఉంటుందని, అసలు కథ అంతా ఇందులోనే ఉందని తెలుస్తోంది.



# ప్రభాస్‌తో మళ్లీ అదే సమస్య...!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గత ఏడాది ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయాడు, అయితే ఈ ఏడాది ఆరంభంలోనే రాజా సాబ్ సినిమాతో వచ్చాడు. మారుతి దర్శకత్వంలో రూపొందిన రాజాసాబ్ సినిమా డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. గత ఏడాది లోటును ఈ ఏడాది రెండు సినిమాలతో భర్తీ చేయాలని ప్రభాస్ అనుకున్నాడు. గత పదేళ్లుగా ప్రభాస్ ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేయాలి అనుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. కానీ ప్రతి సారి ఏదో ఒక కారణంతో సినిమాలు వాయిదా పడటం, షూటింగ్ ఆలస్యం కావడం జరుగుతుంది. ఈ ఏడాదిలో ఫౌజీ సినిమాతో ప్రభాస్ రావాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒక వైపు ఫౌజీ సినిమాను చేస్తూనే మరో వైపు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాను మొదలు పెట్టాలని ప్రభాస్ అనుకున్నాడు. కానీ అలా జరిగే పరిస్థితి లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

**స్పిరిట్ మూవీ షూటింగ్...**

ప్రభాస్ గత ఏడాది నుంచి స్పిరిట్ సినిమా షూటింగ్‌ను హోల్డ్‌లో పెడుతూ వచ్చాడు. ఇప్పుడు ప్రభాస్ తన దృష్టిని ఫౌజీ పై పెట్టాడు. స్పిరిట్ సినిమా కోసం సందీప్ వంగ బల్క్ డేట్లు కావాలని కోరాడని, అందుకు ప్రభాస్ ఓకే చెప్పాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఫౌజీ షూటింగ్ పూర్తి అయితే తప్ప ఇప్పుడు ప్రభాస్ బల్క్ డేట్లు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే స్పిరిట్ సినిమా మొదలు పెట్టడానికి ఇంకా చాలా సమయం పడుతుందని సమాచారం అందుతోంది. ప్రభాస్‌తో ఏ సినిమా మొదలు పెట్టినా ఇదే పరిస్థితి అంటూ ఇండస్ట్రీలో కొందరు చెవులు కొరుక్కుంటున్నారు. ఎక్కువ సినిమాలు కమిట్ కావడం, వాటికి సరైన సమయంలో డేట్లు ఇవ్వలేక పోవడం అనేది ప్రభాస్‌కి కామన్ అయ్యింది అంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. సందీప్ వంటి దర్శకుడిని దాదాపుగా రెండేళ్లు ఖాళీగా కూర్చోబెట్టిన ఘనత ప్రభాస్ కి దక్కిందని మరికొందరు ట్రోల్ చేస్తున్నారు.

బాలీవుడ్‌లో యానిమల్ తర్వాత...యానిమల్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో ముఖ్యంగా బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన తదుపరి సినిమాను ఎప్పుడో ప్రకటించాడు. ఆయన ప్రభాస్‌తో కాకుండా మరో హీరోతో తన తదుపరి సినిమాను ప్రకటించి ఉంటే కచ్చితంగా ఇప్పటి వరకు ఆ సినిమా విడుదల అయ్యి ఉండేది అనేది ప్రతి ఒక్కరూ అంటున్న మాట. ప్రతిభావంతుడు అయిన సందీప్ వంగ ఏడాదికి ఒక సినిమా చేస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. అలాంటి దర్శకుడు ఇప్పుడు ప్రభాస్ వలలో చిక్కడంతో అటు పోలేక, ఇటు రాలేక అన్నట్లుగా పరిస్థితి మారింది. సందీప్ తో సినిమా అంటే డజను మంది పెద్ద హీరోలు రెడీగా ఉన్నారు. అయినా కూడా సందీప్ మాత్రం ప్రభాస్ కోసం దాదాపు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నాడు. ప్రభాస్ తో సినిమా చేయాలి అనుకుంటే ఆ దర్శకుడు కనీసం రెండేళ్లు ఎదురు చూడాల్సిందే అని మరోసారి నిరూపితం అయిందని టాక్.

**ఈ ఏడాదిలోనే ప్రభాస్ ఫౌజీ...**

ప్రభాస్ వరుస సినిమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నప్పటికీ ఆయన చుట్టూ ఉన్న పరిస్థితులు అనుకూలించడం లేదు. అందుకే ప్రభాస్ మరోసారి స్పిరిట్ సినిమా షూటింగ్ ను వాయిదా వేసే పరిస్థితి ఏర్పడింది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఫౌజీ సినిమాను మరో రెండు మూడు నెలల్లో పూర్తి చేసి అప్పుడు స్పిరిట్ సినిమాకు ప్రభాస్ డేట్లు ఇచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తుంది. ఆ విషయంలో మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రభాస్ సినిమాలు ఫ్లాప్ అయినా... ఆయన సినిమాలు కమర్షియల్‌గా నిరాశ పరచినా క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గదు. ప్రభాస్ సినిమా రాబోతుంది అంటే దేశ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు, ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకే ఇప్పుడు ఫౌజీ, స్పిరిట్ సినిమాల కోసం దేశ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫౌజీ 2026 లో విడుదల కానుండగా, స్పిరిట్ మూవీని 2027 లో విడుదల చేస్తామని అన్నారు. ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు కనుక విడుదల విషయంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో రెండు సినిమాలు కూడా ప్రభాస్ నుంచి రావాల్సి ఉన్నాయి. అవి ఎప్పుడు వస్తాయి అనేది క్లారిటీ లేదు.






# మలయాళంలోకి అనుష్క ఎంట్రీ.. 'కథనార్' ట్రైలర్ రిలీజ్!

'బాహుబలి' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న స్వీటీ అనుష్క శెట్టి, ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. జయసూర్య హీరోగా నటిస్తున్న ఫాంటసీ థ్రిల్లర్ 'కథనార్' చిత్రంతో ఆమె మాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నప్పటికీ, తెలుగు ప్రేక్షకులకు మాత్రం కొన్ని సందేహాలను మిగిల్చింది. అనుష్క 50వ సినిమా కావడంతో ఫ్యాన్స్ ఈ ప్రాజెక్ట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆ విశేషాలేంటో చూద్దాం. ట్రైలర్‌లో అనుష్క మెరుపులు: దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత అనుష్క వెండితెరపై కనిపించబోతుండటంతో 'కథనార్' ట్రైలర్ కోసం అందరూ ఎదురుచూశారు. అయితే, చిత్ర యూనిట్ విడుదల చేసిన ట్రైలర్‌లో అనుష్క కేవలం రెండు మూడు షాట్స్‌కే పరిమితం కావడం అభిమానులను కొంచెం నిరాశకు గురిచేసింది. విజువల్స్ పరంగా సినిమా చాలా రిచ్‌గా కనిపిస్తోంది. హారర్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో కూడిన మేకింగ్ హాలీవుడ్ స్థాయిలో ఉంది. అనుష్క లుక్స్ బాగున్నప్పటికీ, ఆమె పాత్ర నిడివి ఎంతవరకు ఉంటుందోననే ఇండస్ట్రీలో చర్చ మొదలైంది. అర్థం కాని తెలుగు డబ్బింగ్: మలయాళంలో రూపొందిన ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో కూడా భారీగా రిలీజ్ చేస్తున్నారు. అయితే, తెలుగు ట్రైలర్‌లో వాడిన పదాలు సగటు ప్రేక్షకుడికి అంతగా అర్థం కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బింగ్ విషయంలో మరింత జాగ్రత్త తీసుకుంటే బాగుండేదనిపిస్తోంది. కంటెంట్ పరంగా ఒక మంత్రగాడి కథలా అనిపిస్తున్నా, కాన్సెప్ట్ క్లియర్‌గా అర్థం కాకపోవడం ఒక మైనస్. కేవలం విజువల్స్ చూసి సినిమాను అంచనా వేయడం కష్టంగా మారింది.ాాశ్రీంశీ =ఖుంం - మరో టాలీవుడ్ హీరో పెళ్లి.. ఎప్పుడంటే? అనుష్క కెరీర్‌లో మైలురాయి: అనుష్క శెట్టికి ఇది 50వ చిత్రం కావడం విశేషం. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో ఫర్వాలేదనిపించినా, గతేడాది వచ్చిన 'ఘాటీ' డిజాస్టర్‌గా మిగిలింది. దీంతో ఈ మలయాళ చిత్రం ఆమెకు చాలా కీలకంగా మారింది. జయసూర్యతో పాటు ప్రభుదేవా, వినీత్ వంటి పేరున్న నటులు ఉండటం ఈ సినిమాకు ప్లస్ పాయింట్. రోజిన్ థామస్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా అనుష్కకు పూర్వవైభవం తెస్తుందని ఆమె ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. దిల్ రాజు బిగ్ ప్లాన్ ప్రస్తుతం వదిలిన ట్రైలర్ ప్రకారం 'కథనార్' జూలై లేదా ఆగస్టు నెలల్లో థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉంది. మలయాళంలో ఇలాంటి భారీ బడ్జెట్ ఫాంటసీ సినిమాలు అప్పుడప్పుడు వస్తుంటాయి. అనుష్క క్రేజ్ ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఓపెనింగ్స్ తెచ్చే ఛాన్స్ ఉంది. మరి ఈ 50వ సినిమాతో అనుష్క మళ్ళీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతుందో లేదో చూడాలి. ఏదేమైనా స్వీటీని మళ్ళీ వెండితెరపై చూడటం కోసం ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు!


# సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్..





బాలీవుడ్ భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్, తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి కలయికలో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 63వ సినిమాగా (ాంఎజ63) దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నిన్ననే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రాగా, అప్పుడే ఈ సినిమాకు సంబంధించిన మరో భారీ అప్‌డేట్‌ను చిత్ర యూనిట్ బయటపెట్టింది. ఈ క్రేజీ యాక్షన్ డ్రామాలో హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌కు మేకర్స్ తెరదించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో కొత్త రకం కథల ట్రెండ్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో వంశీ పైడిపల్లి లాంటి కమర్షియల్ దర్శకుడు సల్మాన్ ఖాన్ స్టార్ ఇమేజ్‌ను ఎలా వాడుకుంటారనే చర్చ జరుగుతోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా, సినిమాలో ఫీమేల్ లీడ్ పాత్రకు కూడా చాలా ప్రాధాన్యత ఉందని సమాచారం. అందుకే ఈ పాత్ర కోసం ఏరికోరి ఒక పాపులర్ స్టార్‌ను ఎంపిక చేశారు. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార నటించబోతున్నారు.?నయనతార ఇప్పటికే షారుఖ్ ఖాన్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్ ఆడియన్స్‌కు బాగా దగ్గరయ్యారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్ రేంజ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. వంశీ పైడిపల్లి తన సినిమాల్లో హీరోయిన్ల పాత్రలను చాలా హుందాగా, పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తారనే పేరుంది. అందుకే నయనతార లాంటి టాలెంటెడ్ నటి ఈ ప్రాజెక్టులోకి రావడం సినిమాకు పెద్ద బలం అని చెప్పొచ్చు. సల్మాన్ నయన్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందో చూడాలని ఫ్యాన్స్ అప్పుడే ఆసక్తి చూపిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానుంది. ఒక తెలుగు నిర్మాత, తెలుగు దర్శకుడు కలిసి బాలీవుడ్ టాప్ స్టార్‌ను హ్యాండిల్ చేయడం స్పెషల్. దిల్ రాజు తన మార్క్ మేకింగ్‌తో బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి. నటీనటుల ఎంపికలోనే ఇంతటి జాగ్రత్తలు తీసుకుంటున్నారంటే, కథ విషయంలో కూడా మేకర్స్ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు కనిపిస్తోంది. ?ఇక సల్మాన్ నయనతార కాంబినేషన్ ఈ సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచేసింది చేసింది. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్ట్ నుంచి మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది.

# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న టోవినో థామస్.. కారణం ఏంటంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న ప్రాజెక్ట్‌లో ( 'డ్రాగన్' వర్కింగ్ టైటిల్) మలయాళ స్టార్ హీరో టోవినో థామస్ ఒక కీలకమైన పాత్రలో నటించబోతున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై స్పందిస్తూ.. తాను ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలిపాడు టోవినో థామస్. తన తాజా మలయాళ చిత్రం 'పళ్లిచట్టాంబి' ప్రమోషన్స్‌లో పాల్గొన్న టోవినో థామస్ 'డ్రాగన్' సినిమాలో తాను నటించడం లేదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ సినిమాలో నటించాలనే ఆశ తనకు బలంగా ఉన్నప్పటికీ, తాను ఒప్పుకున్న ఇతర సినిమాల వల్ల డేట్స్ కేటాయించడం సాధ్యపడలేదని ఆయన వివరించారు. ఈ కాల్‌షీట్ల సమస్య కారణంగానే ఇంతటి భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. 'డ్రాగన్' చిత్రంలో టోవినో ఒక పవర్‌ఫుల్ విలన్ రోల్‌లో గానీ, లేదా హీరోకి సమానమైన ఒక బలమైన పాత్రలో గానీ కనిపిస్తారని అంతా భావించారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్‌తో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. టోవినో థామస్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, ఆయన కోసం అనుకున్న ఆ పవర్‌ఫుల్ పాత్ర కోసం మరొకరిని ప్రశాంత్ నీల్ తీసుకున్నట్లు సమాచారం.